క్లుప్తంగా

స్థల పరిశీలన



జనగామ రూరల్: మండలంలోని యశ్వాం తాపూర్‌లో రియల్ ఎస్టేట్‌దారులు రెచ్చిపోతు న్నారు. ఏకంగా గ్రామంలోని పంచాయతీ భూమి అయిన శ్రీచక్ర వెంచర్‌లో నిబంధనల ప్రకారం ఇచ్చిన 3ఎకరాల 28 గుంటల్లో అక్ర మంగా 20 గుంటల భూమిలో కనీలను నాటా రు. విషయం తెలుసుకున్న ఎంపీడీఓ హసీం శుక్రవారం పరిశీలించారు. గ్రామంలో రైతుల తో మాట్లాడి హద్దులు ఏర్పాటు చేస్తామని తెలి పారు. పంచాయతీ భూమిని ఆక్రమిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ప్రైవేట్ ఎలక్ట్రీషియన్లను ప్రభుత్వం ఆదుకోవాలి



చిల్పూరు: ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ప్రైవేట్ ఎలక్ట్రీషన్స్, ప్లంబర్ అసోసి యేషన్లను ఆదుకుంటామని ఇచ్చిన హామీ నేటికీ అమలు కాలేదని సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఇట్టబోయిన కుమార్ అన్నారు. చిల్పూరులో శుక్రవారం మండల కమిటీ సమా వేశాన్ని అధ్యక్షుడు తోట మల్లయ్య అధ్యక్షతన నిర్వహించారు. అనంతరం కమిటీని ప్రకటిం చారు నలిమెల శ్రీనివాస్, హైమద్, రాజు, జమ్మీస్, వెంకన్న, లింగయ్య, రావుల్, రంజిత్ కుమార్, క్రిష్ణ, దయాకర్ పాల్గొన్నారు.

ఆర్థిక సాయం



పాలకుర్తి: మండలంలోని లక్ష్మీనారాయ ణపురం గ్రామంలో బొడిగె బండమల్లు ఇటీ వల అనారోగ్యంతో మృతి చెందగా ఆయన భార్య లక్ష్మికి శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ సంఘం ఆధ్వర్యంలో రూ.15వేలు అందజే శారు. గూడ దామోదర్, నాగన్న, సోమయ్య, సోమయ్య, వెంకటేశ్వర్లు, మదార్, కొండయ్య, సుధాకర్, మహేష్ పాల్గొన్నారు.

ప్రతిభ చాటిన విద్యార్థులు

కొడకండ్ల: మండలకేంద్రంలోని మై రెడీమర్ ఇంగ్లిష్ మీడియం స్కూల్‌లో శుక్రవారం ఎక్కాల పోటీలు నిర్వహించారు. ఇందులో 5వ తరగతి విద్యార్థి ఇడబోయిన సిద్ధూ 40 ఎక్కా లు, మూడో తరగతి విద్యార్థిని చిదిరాల ప్రజ్వల 38 ఎక్కాలు ఆపకుండా చదివి ప్రతిభను కనబరిచారు. దీంతో హెచ్ఎం ప్రసన్న కుమార్ ఒక్కొక్కరికి రూ.500 చొప్పున నగదును బహుమతిగా అందజేసి అభినందించారు.

9న గుండె వైద్య శిబిరం

రఘునాథపల్లి: లయన్స్‌క్లబ్ ఆఫ్ రఘునాథపల్లి స్టేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ ప్రతిమ ఆస్ప త్రి సహకారంతో ఈ నెల 9న మండల కేంద్రం లోని ఆర్య వైశ్యభవన్‌లో గుండె వైద్య శిబిరాన్ని ఉచితంగా నిర్వహించనున్నట్లు లయన్స్ అధ్య క్షుడు కూరెళ్లి ఉపేందర్ శుక్రవారం ఒక ప్రక టనలో తెలియజేశారు. ఉదయం 9 గంటలకు ప్రారంభమయ్యే వైద్య శిబిరంలో నిపుణులైన కార్డియాలజి, జనరల్ ఫిజిషియన్ వైద్యులు బీపీ, జీఆర్‌బీఎస్, 2డీ ఎకో, ఈసీజీ పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. మండల ప్రజలు ఉచిత గుండె వైద్య శిబిరాన్ని వినియోగించు కోవాలని సూచించారు.

ట్రాక్టర్ దొంగల అరెస్ట్



జనగామ రూరల్: విలాసాలకు అలవాటు పడి కొంతకాలంగా ట్రాక్టర్, పనిముట్లు దొంగిలి స్తున్న ఆరుగురిని శుక్రవారం జనగామ పోలీసులు పట్టుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. డీసీపీ ఆదేశాల మేరకు స్థానిక ఆర్ అండ్ బీ గెస్ట్ హౌజ్ వద్ద తనిఖీలు నిర్వహిస్తుండగా ఆరుగురు నిందితులు మూడు ట్రాక్టర్లపై పనిముట్లు తీసుకొని జన గామకు వస్తుండగా వారిని ఆపే క్రమంలో పారిపోయేందుకు యత్నించారు. దీంతో వారిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి మూడు ట్రాక్టర్లు, కేజ్ వీల్స్, కల్టివేటర్, లింక్ రాడ్, సైడ్ కొమ్ములు స్వాధీనం చేసుకుని అదుపులోకి తీసుకున్నారు. కాగా, నిందితులు పెద్దపహాడ్‌కు చెందిన ఏ.రాజశేఖర్, కే.రవి, ఎస్.తిరుపతి, ఎస్.కనుకరాజు, పీ.శ్రీకాంత్, జి.సంజీవ్‌కుమార్‌లుగా గుర్తించారు. వీరిని అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. ఎస్సైలు శ్రీనివాస్, జీనత్, ఏఎస్సై శ్రీనివాస్‌రాజు, కానిస్టేబుళ్లను డీసీపీ సీతారాం, సీఐ శ్రీనివాస్ అభినందించారు.

తూములకు తుప్పు!

- పాడైన ఇబ్రంపూర్ చెరువు తూము గేట్లు
- మూడేళ్లుగా మరమ్మతుకు నోచుకోని వైనం
- చెరువునిండా నీరున్నా నిష్ప్రయోజనమే..
- పట్టించుకోని పాలకులు
- రబీ సాగుపై అన్నదాతల ఆందోళన

రఘునాథపల్లి: చెరువు నిండింది.. పంటల సాగుకు ఇక ఏ రందీ లేదనుకున్నారు రైతులు. కానీ, అధికారులు, పాలకుల నిర్లక్ష్యంతో అన్నదాతలకు ఆవేదన తప్పడంలేదు. మండలంలోని ఇబ్రహీం పూర్ చెరువు తూము మూడేళ్లుగా పని చేయడం లేదు. దీంతో దిగువకు నీళ్లు వదిలే అవకాశం లేకపో వడంతో ఆయకట్టు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు. మండలంలోని ఇబ్రహీంపూర్ చెరువు కింద ఇబ్రహీంపూర్‌తో పాటు నిడిగొండ గ్రామాల రైతు లకు చెందిన సుమారు 300 ఎకరాల నుంచి 350 ఎకరాల ఆయకట్టు ఉంది. మూడేళ్ల కింద చెరువులో కొద్ది పాటి నీరు ఉండటంతో భూగర్భజలాలు అడు గంటి పోకుండా బోర్లు, బావులు దెబ్బతినకుండా ఉండేందుకు తూము మూసివేశారు. అప్పటి నుంచి ప్రతి ఏటా చెరువు నిండుతున్నా తూము తీసిన దాఖలాలు లేవు. ఈ రబీ సీజన్ కోసం సాగునీరు వదిలేందుకు ఇటీవల గ్రామ రైతులు తహసీల్దార్ ఎండీ అన్వర్ అనుమతి తీసుకున్నారు. రెవెన్యూ అధికారుల సమక్షంలో తూము తెరిచేందుకు ప్రయ త్నించగా.. సాధ్యపడలేదు. మూడేళ్ల క్రితం మూసి వేయడం.. అప్పటి నుంచి నిర్వహణను పట్టించు కోకపోవడమే ఇందుకు కారణంగా తెలుస్తోంది. అధికారులు అనుమతించినా.. తూము గేట్లు తెరు చుకోకపోవడంతో రబీ సీజన్‌లో వరి సాగు చేయాల నుకునే రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బావు లు, బోర్ల కింద ఇప్పటికే వరి సాగు చేపట్టగా.. చెరువు ఆయకట్టు రైతులు మాత్రం దిక్కులు చూడా ల్సిన దుస్థితి. ఇరిగేషన్ అధికారులు స్పందించి



మరమ్మతుకు నోచుకోని తూము

తూము గేట్లకు మరమ్మతు చేయడం లేదా కొత్తవి ఏర్పాటు చేయాలని రైతులు కోరుతున్నారు.

జీవనోపాధి కోల్పోతున్న మత్స్యకారులు

ఈచెరువులో మత్స్యకారులు చేపలను పెంచుతు న్నారు. చెరువు నిండా నీళ్లు ఉండడంతో చేపలు పట్టే పరిస్థితి లేదు. దీంతో మత్స్య సంపద మృత్యువాత పడుతుందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తూము తెరిచి సాగునీటిని వదిలితే.. నీటి నిల్వ తగ్గి చేపలు పట్టడం సులభంగా ఉంటుందని పేర్కొం టున్నారు.

చేపలు చనిపోతున్నాయి..



మూడేళ్లుగా ప్రతి యేటా చెరువు చేప పిల్లలు వదులుతున్నాం.. చెరువు నిండుగా ఉండడంతో చేపలు పట్టడం ఇబ్బందిగా మారింది. దీంతో మత్స్యసంపద మృత్యువాతపడుతోంది.

– పండుగ ఉప్పలయ్య

సాగుకు నీరు విడుదల చేయాలి



తూము తెరుచుకోకపోవడంతో సాగు భూమి పడావుగా ఉంచాల్సిన దుస్థితి నెల కొంది. మూడెళ్లుగా తూము మరమ్మతు చేయడంలేదు. అధికారులు స్పందించి తూము మరమ్మతు చేసి, నీరు విడుదల చేయాలి.

– మోర్తాల మహేందర్, రైతు

సమస్య మా దృష్టికి రాలేదు..

ఇబ్రహీంపూర్ చెరువు తూము పని చేయడం లేదని మా దృష్టికి రాలేదు. విషయం తెలుసుకుని, సమస్య ఉన్న తాధికారులకు వివరిస్తాం. రైతులు, మత్స్యకారులకు ఇబ్బంది లేకుండా చర్యలు చేపడతాం.

– గీత, ఇరిగేషన్ ఏఈ

క్రీడా ప్రాంగణాలను వినియోగంలోకి తేవాలి

బచ్చన్నపేట: గ్రామాల్లోని క్రీడా ప్రాంగణాల నిర్మా ణాలను పూర్తి చేసి వినియోగంలోకి తీసుకు రావాలని ఎంపీడీఓ రఘురామకృష్ణ అన్నారు. శుక్ర వారం మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించి, వన నర్సరీలు, క్రీడా ప్రాంగణాలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాం తాల్లో యువకులు ఆటలను ఆడుకోవడానికి వీలుగా రాష్ట్ర ప్రభుత్వం క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేసిందని, గ్రామస్తులకు అందుబాటులో వీటిని నిర్మించాలన్నారు. ప్రజలకు అన్ని వసతు లను కల్పిస్తూ పరిసరాలను పరిశుభ్రంగా ఉం చాలని తెలిపారు. గ్రామ పంచాయతీల టార్గెట్‌ల ప్రకారం నర్సరీల్లో మొక్కలను పెంచడానికి కవ ర్లను మట్టితో నింపించాలన్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, జీపీ సిబ్బంది పలువురు పాల్గొన్నారు.



పోచన్నపేటలో పరిశీలిస్తున్న ఎంపీడీఓ

తరిగొప్పుల: పల్లెప్రగతిలో భాగంగా ఉపాధిహామీ నిధులతో మండలంలోని అక్కరాజుపల్లిలో చేపట్టిన క్రీడా ప్రాంగణం నిర్మాణ పనులను ఏపీఓ లిం గయ్య శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కబడ్డీ, వాలీబాల్ ఆట స్థలాలకు కొలతలు తీశారు. కార్యక్రమంలో సర్పంచ్ అమిరిశెట్టి వీరేందర్, పం చాయతీ కార్యదర్శి అమరేందర్‌రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ కిరణ్, టీఏ మహేష్, రంజిత్ పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి కృషి



బచ్చన్నపేట: పూజ చేస్తున్న సర్పంచ్ వెంకట్‌గౌడ్

బచ్చన్నపేట: మండలంలోని కొన్నె గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న హరిజనుల కులదైవమైన మాతమ్మ ఆలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తా నని సర్పంచ్ వేముల వెంకట్‌గౌడ్ అన్నారు. శుక్ర వారం ఆలయం వద్ద పూజలు చేసి సొంత ఖర్చుల తో రూ.50 వేల విలువైన స్లాబ్ పోయించారు. అనంతరం మాట్లాడుతూ హిందువుల పండుగలు అందరిలో ఐక్యత పెంచుతాయన్నారు. కార్యక్ర మంలో శ్రీకాంత్, యాదగిరి, సోమయ్య, రాములు,



నర్మెట: నగదును అందజేస్తున్న రాజిరెడ్డి

రఘుపతి, కొప్పురపు సిద్దారెడ్డి, నర్సింహ్మాచారి, పోచయ్య, ఇస్తారి, కనుకయ్య పాల్గొన్నారు.

గుడి నిర్మాణానికి విరాళం

నర్మెట: మండలంలోని గండిరామారంలో నిర్మించ నున్న దుర్గమ్మ దేవాలయానికి బీఆర్ఎస్ ఉమ్మడి మండలాల కన్వీనర్ పెద్ది రాజిరెడ్డి శుక్రవారం రూ.50,116 అందజేశారు. తనను కలిసిన సర్పంచ్ జాల స్వేతా కిషన్, ఉప సర్పంచ్ మిడిదొడ్డి మల్లయ్య, మాజీ సర్పంచ్ బావండ్లపల్లి భూమాతా రాజు, బొడికె వెంకన్న, తుప్పుడు రమేష్, చెవుల కుమార్‌లకు నగదును అందజేశారు.

'సమస్యల పరిష్కారంలో ముందుండేది పీఆర్టీయూ'



చిల్పూరు: క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న సంఘం బాధ్యులు



జనగామ రూరల్: క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎంపీపీ జయశ్రీ, తదితరులు

చిల్పూరు: ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో ముందుడేది పీఆర్టీయూ అని మండల నోడల్ అధికారి రవీందర్‌రావు అన్నారు. మండలంలోని చిన్నపెండ్యాల ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవర ణలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను మండల శాఖ అధ్యక్షుడు దాసి శ్రవణ్‌కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. త్వరలోనే ఉపాధ్యాయుల ప్రమో షన్ షెడ్యూల్ విడుదలై ఈనెలాఖరు వరకు ప్రమో షన్ ప్రక్రియ పూర్తయ్యే విధంగా రాష్ట్ర శాఖ ప్రయ త్నాలు చేస్తున్నట్లు చెప్పారు. నర్సింహారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, విజేందర్, అశోక్, విజేందర్‌రెడ్డి, రాం బాబు, శ్రీధర్‌రెడ్డి, కవిత, శ్రీనివాస్ పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

జనగామ రూరల్: అబ్బాస్ తైక్వాండో అకాడమి నూతన సంవత్సరం క్యాలెండర్‌ను శుక్రవారం జిల్లా కేంద్రంలో జేఎస్ఎఫ్ చైర్మన్ డాక్టర్ సుల్తాన్ రాజా, లింగాల ఘనపురం ఎంపీపీ చిట్ల జయశ్రీ శుక్ర వారం ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో అబ్బా స్, రాజు, కార్తిక్, కౌశిక్, రమేష్, నవీన్ పాల్గొన్నారు.

నేడు గ్రామాల్లో మంత్రి పర్యటన



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ నాగిరెడ్డి

పాలకుర్తి టౌన్: నిధులు మంజూరైన అభివృద్ధి పనుల పరిశీలనకు ఈ నెల 7న రాష్ట్ర మంత్రి ఎర్రబె ల్లి దయాకర్‌రావు నియోజకవర్గంలో పర్యటించను న్నట్లు ఎంపీపీ నల్లా నాగిరెడ్డి తెలిపారు. శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పాలకుర్తి, బమ్మెర, వల్మిడి, చెన్నూరు గ్రామాల్లో పనులు పరిశీలించనున్నారు. అనంతరం క్యాంపు కార్యాలయంలో అధికారులతో సమీక్ష నిర్వహించనున్నారు. రాంచంద్రయ్య శర్మ, జెడ్పీటీ సీ శ్రీనివాసరావు, నవీన్, యాకాంతరావు, రాం బాబు, మదార్, బిక్షపతి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

బాలిక మృతి

లింగాలఘణపురం: మండలంలోని కొత్తపల్లికి చెం దిన 9వ తరగతి విద్యార్థిని గూటం వెన్నెల చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందినట్లు గ్రామస్తు లు తెలిపారు. వెన్నెల చర్మంపై వచ్చిన మార్పులను గుర్తించిన కుటుంబ సభ్యులు స్థానిక వైద్యులను సంప్రదించారు. ఈనేపథ్యంలో ప్రాథమిక చికిత్స అనంతరం శుక్రవారం వరంగల్‌లోని ఎంజీఎం ఆస్పత్రికి తరలించగా.. అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందింది. అయితే ఆస్పత్రికి తరలించేక్రమం లో తాను విషం తాగినట్లు వెన్నెల తల్లిదండ్రులకు చెప్పినట్లు సమాచారం. ఇదే విషయమై ఎస్సై ప్రవీణ్‌ను వివరణ కోరగా వెన్నెల అనారోగ్య కార ణాలతో ఆత్మహత్యకు పాల్పడినట్లు కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

లక్ష పుష్పార్చన పూజ నిర్వహిస్తున్న అర్చకుడు దుర్గాప్రసాద్, భక్తులు



వైభవంగా 'లక్ష పుష్పార్చన'

మహబూబాబాద్ రూరల్: జిల్లా కేంద్రంలోని శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయంలో శుక్ర వారం వాసవిమాతకు ×లక్ష పుష్పార్చన¤ పూజను వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు తాటిపాములు దుర్గాప్రసాద్ వేదమంత్రోచ్చరణల నడుమ 16రకాల పుష్పాల తో అమ్మవారికి లక్ష పుష్పార్చన పూజ నిర్వహిం చారు. మహిళలచే లక్ష కుంకుమార్చన పూజలు ఆచరింపజేశారు. అమ్మవారికి ఇష్టమైన లక్ష పుష్పార్చన పూజను ప్రతి సంవత్సరం పుష్యమా సంలో వచ్చే ఏదైనా శుక్రవారం నిర్వహించడం అనవాయితీగా వస్తుందని అర్చకులు తెలిపారు. లక్ష పుష్పార్చన, లక్ష కుంకుమార్చన పూజలు చేయడం ద్వారా లక్ష్మీదేవి కటాక్షం కలుగుతుం దని, మహిళలకు సౌభాగ్యం చేకూరుతుందని తెలిపారు. మహిళలు లలితాపారాయణం నిర్వ హించారు. కార్యక్రమంలో సహఅర్చకుడు మారే పల్లి కౌశిక్‌శర్మ, ఇమ్మడి రవికుమార్, గీతారాణి, మంజువాణి, చౌడవరపు సుజాత, జ్యోతి, యాద సోమయ్య, కృష్ణకుమారి, యాద నర్సింహారావు, కర్లపాటి కృష్ణారావు, గోపు రాము, లక్ష్మీకాం తారావు తదితరులు పాల్గొన్నారు.

వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరుకావాలి



సమావేశంలో మాట్లాడుతున్న దశమంత్ రెడ్డి



మాట్లాడుతున్న రామ్మోహన్‌రెడ్డి

జనగామ రూరల్: బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా నిర్వహించే వీడియో కాన్ఫరెన్స్‌కు కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరు కావాలని జిల్లా అధ్యక్షుడు ఆరుట్ల దశమంత్‌రెడ్డి కోరారు. జిల్లా కేంద్రంలో శుక్ర వారం ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావే శంలో ఆయన మాట్లాడారు. శనివారం కాన్ఫరెన్స్ లో గ్రామ, మండల, జిల్లా స్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలన్నారు. జనగామలో జూబ్లీ ఫంక్షన్ హాల్, పాలకుర్తిలో శివం గార్డెన్, స్టేషన్ ఘన్ పూర్‌లో సరిపురం గార్డెన్‌లో ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు శ్రీకాంత్ రెడ్డి, హరిశంక ర్, రమేష్, శివరాజ్, శ్రీనివాస్, హరిశ్చంద్ర, జగ దీష్, చంద్రం తదితరులు పాల్గొన్నారు.

దిశానిర్దేశానికే బూత్ అధ్యక్షుల సమ్మేళనం

కొడకండ్ల: తెలంగాణలో బీజేపీ జెండా ఎగుర వేసేం దుకు రాబోవు రోజుల్లో కార్యకర్తలు ఏమేరకు పనిచే యాలనే దానిపై దిశానిర్దేశం చేసేందుకే ప్రతి నియో జకవర్గ కేంద్రంలో బూత్ అధ్యక్షులతో జాతీయ అధ్యక్షుడు నడ్డా ముఖాముఖిగా మాట్లాడేందుకై సమ్మేళన సమావేశాలు నిర్వహించడం జరుగుతుం దని బీజేపీ రాష్ట్ర నాయకులు లేగ రామ్మోహన్‌రావు అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఉపేందర్ అధ్యక్షతన నిర్వహించిన శక్తి కేంద్రాల ఇన్‌చార్జీల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సమావేశం లో బీజేపీ జిల్లా కార్యదర్శి సోమన్న, నాయకులు కోటేశ్వర్‌రావు, రాజశేఖర్‌గౌడ్, సృజన్‌కుమార్, వెం కన్న, శ్రీనివాస్, రమేష్, సాయి, లక్ష్మణ్, రాములు, అంజనేయులు, శ్రీనివాస్, ప్రకాష్ పాల్గొన్నారు.

గ్రామాల్లో బీజేపీ పటిష్టతకు కృషి చేయాలి

దేవరుప్పుల : పల్లెపల్లెన బీజేపీ పటిష్టతకు కృషి చేయాలని ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు లేగ రాంమో హన్‌రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేం ద్రంలోని పార్టీ కార్యాలయంలో తిరుపతి నాయక్ అధ్యక్షతన శక్తి కేంద్రాల ఇన్‌చార్జ్‌ల సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తెలం గాణలోని ప్రతి నియోజకవర్గ కేంద్రంలో బూత్ అధ్యక్షుల సమ్మేళనం నిర్వహిస్తూ జాతీయ అధ్యక్షు లు జేపీనడ్డతో కార్యకర్తల ముఖాముఖి కార్యక్రమం ఉంటుందన్నారు. కార్యక్రమంలో రాజశేఖర్ గౌడ్, సృజన్ కుమార్, రాజు, పెద్ద ఉప్పల్‌రెడ్డి, కరుణాక ర్, ఉదయ్, రాజు, భాస్కర్, సాయి పాల్గొన్నారు.

పశుమిత్రలను గుర్తించి వేతనం ఇవ్వాలి



పాలకుర్తి: వినతి పత్రం అందజేస్తున్న నాయకులు



బచ్చన్నపేటలో..



దేవరుప్పులలో..

పాలకుర్తి: పశు మిత్రలను 8 ఏళ్లుగా సేవలందిస్తున్న వారిని గుర్తించి సరైన వేతనం ఇవ్వాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి సోమన్న, పశు మిత్ర సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు సంధ్య కోరారు. శుక్రవారం ఈ మేరకు పలువురు పశు మిత్రులులతో కలిసి వినతి పత్రాన్ని తహసీల్దార్ పాల్‌సింగ్‌కు శుక్రవారం అందజేశారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ గత ఎనిదేళ్లుగా ఎలాం టి వేతనం తీసుకోకుండా పశు వైద్యం చేస్తున్నారని అన్నారు. గేదెలు, ఆవులు, మేకలు, జంతువులు ఆరోగ్య సమస్యలకు చికిత్స అందించినా.. గుర్తింపు లేదని తెలిపారు. కార్యక్రమంలో వైద్య సేవకులు సంధ్యారాణి, బక్క రాజేశ్వరి, సంఘి, అనిత, ఒర్రె రజిత పాల్గొన్నారు.

రఘునాథపల్లి: ఎనిమిదేళ్లుగా పశువైద్య ఆరోగ్యశా ఖలో సేవలందిస్తున్న పశుమిత్రలకు వేతనాలు ఇవ్వాలని సీఐటీయూ మండల అధ్యక్షుడు పొదల నాగరాజు, పశుమిత్ర జిల్లా అధ్యక్షులు కె మంగ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి మహేందర్, కదారి ఐలయ్య, సంధ్య, మంజుల, సరళ పాల్గొన్నారు.

ఉద్యోగ భద్రత కల్పించాలి

దేవరుప్పుల: పశుమిత్రలకు ఉద్యోగ భద్రత కల్పిం చాలని సీఐటీయూ మండల కన్వీనర్ బస్వ రామ చంద్రు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దార్ ఎడ్ల రవీందర్‌రెడ్డికి అం దజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఐకేపీ ద్వారా శిక్షణ ఇచ్చి పశువైద్యశాఖలలో సేవలు తీసుకుంటున్నప్పటికీ కనీస వేతనం ఇవ్వకుండా పని చేయించుకోవడం తగదన్నారు. పశుమిత్రలకు కనీస వేతనం, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం, టీఏ డీఏ అలవెన్సులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్ర మంలో పశుమిత్రలు నయూమ్‌బేగమ్, అనిత, స్వప్న, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

బచ్చన్నపేట: పశువైద్య ఆరోగ్య శాఖలో పశు మిత్రు లుగా సేవలందిస్తున్న వారికి వేతనం నిర్ణయించి భద్రత కల్పించాలని సీఐటీయూ మండల కార్యద ర్శి అన్నెబోయిన రాజు ప్రభుత్వాన్ని శుక్రవారం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ విన యలత, ఏపీఎం మురారిలకు శుక్రవారం వినతి పత్రం అందజేశారు. వైదేహి తదితరులు ఉన్నారు.

నేడు సీజేఐటీలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

జనగామ: యశ్వంతాపూర్ క్రీస్తు జ్యోతి ఇంజనీరింగ్ కళాశాలలో నేడు(శనివారం) 25 సంవత్సరాల పూర్వ విద్యార్థుల (సిల్వర్ జూబ్లీ) సమ్మేళనం నిర్వ హించనున్నట్లు కళాశాల డైరెక్టర్ ఫాదర్ అగస్టీన్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సీజేఐటీ 1998లో స్థాపించగా.. నాటి నుంచి నేటి వరకు చద విన, చదువుకుంటున్న విద్యార్థులను ఒకే వేదిక పైకి తీసుకు వచ్చేలా సిల్వర్ జూబ్లీ సమ్మేళనం ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ రెడ్డి, హెచ్ఓడీలు కరుణాక ర్, వికాస్, రమణ, రామరాజు, సరిత, ఏఎస్‌రావు, కన్వీనర్ ప్రణయ్ కుమార్, యాకూబ్, స్వప్న తదితరులు ఉన్నారు.



మాట్లాడుతున్న ఫాదర్ అగస్టీన్‌రెడ్డి

డబుల్ బెడ్ రూం ఇళ్లు మంజూరు చేయాలి

జనగామ రూరల్: ఇళ్లు లేని పేదలకు డబుల్ బెడ్ రూం ఇళ్లు మంజూరు చేయాలని సీపీఐ జిల్లా కార్య వర్గ సభ్యుడు జూవారి రమేష్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ.. ఆన్‌లైన్‌లోదరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్క రికీ ఇల్లు మంజూరు చేయాలని కోరారు. దేశంలో రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ.. పేదల నడ్డి విరుస్తున్నారని పేర్కొన్నారు. కేంద్రం దేశ సంపదను పెట్టుబడిదారులకు దోచి పెడుతుం దని పెట్రోల్, డీజిల్ ధరలను నియంత్రిచడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఆరోపించారు. కార్యక్రమంలో నాయకులు వెంకట్‌రెడ్డి, గట్టుమల్లు, సత్తయ్య, యాకూబ్, యాదగిరి పాల్గొన్నారు.

నియామకం

దేవరుప్పుల : గౌడ ఐక్య సాధన సమితి యూత్ మండల అధ్యక్షుడిగా కామారెడ్డిగూడే నికి చెందిన దుద్దుల ఆంజనేయులుగౌడ్ నియ మితులయ్యారు. బాధ్యతలు అప్పగించినం దుకు రాష్ట్ర అధ్యక్షుడు అంబాల నారాయణ, కార్య నిర్వాహక అధ్యక్షుడు భిక్షపతికి కృతజ్ఞత లు తెలిపారు.

విద్యార్థినులు ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్లాలి

జనగామ రూరల్: విద్యా ర్థినులు అన్ని రంగాల్లో రాణించి ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్లాలని ఇన్నర్ విల్ సంస్థ సభ్యులు సైకాల జిస్ట్ ఆలేటి కల్పలత అన్నారు. శుక్రవారం జన గామ పట్టణంలోని బాలికల పాఠశాలలో అవ గాహన సదస్సు నిర్వహిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రోజు రోజుకూ మహిళలు, బాలికలపై దాడులు పెరుగు తున్నాయని తెలిపారు. తమకు తాము ఏవిధంగా రక్షించుకోవాలో పలు మెలకులు తెలియజేశారు. మనోధైర్యంతో సమస్యలు పరిష్కరించుకోవాల న్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కృష్ణ మూర్తి, సుమలత, నాగరాణి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కల్పలత

'చలో హైదరాబాద్' విజయవంతం చేయాలి

జనగామ రూరల్: తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు హెచ్ 143 రాష్ట్ర ద్వితీయ మహాసభ ల ను విజయవంతం చే యాలని ఆసం ఘం నా యకులు శుక్రవారం పిలుపునిచ్చారు. శుక్రవారం జనగామ చౌరస్తా అంబేడ్కర్ విగ్రహంవద్ద చలో హైదరాబాద్ వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కన్నా పర్శరాములు, జె.రమేష్, ఉపేందర్, పృథ్వి, గిరి, గణే ష్, రేవంత్, సిద్దులు, వినయ్, శ్రీకాంత్, చంద్రశేఖర్, శివశంకర్ పాల్గొన్నారు.



వాల్ పోస్టర్లు ఆవిష్కరిస్తున్న జర్నలిస్టులు